keratam.in
# కెరటం
(సామాన్యుడి ఆయుధం) న్యూస్
www.digital.keratam.in





## మహిళల సంక్షేమానికి
# సీఎం కేసీఆర్ కృషి




- మహిళలకు ఎక్కడ లేనివిధంగా తెలంగాణలో పథకాలు అమలు
- మహిళా శిశు సంక్షేమానికి స్వరాష్ట్రంలో పెద్దపీట
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- ఘనంగా తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం
- పూల వర్షంతో విప్ రేగాకు ఘన స్వాగతం పలికిన మహిళలు

**శామ్, జూన్13(కెరటం ప్రతినిధి)**

మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, మహిళలకు ఎక్కడ లేనివిధంగా తెలంగాణలో పథకాలు అమలు అవుతున్నాయని, మహిళా శిశు సంక్షేమానికి స్వరాష్ట్రంలో పెద్దపీట వేసిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ద ఉత్సవంలో భాగంగా తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలిత వారికి పూల వర్షంతో మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ గారు మహిళలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి ఆసరా పెన్షన్ ఇచ్చేవరకు ప్రతి స్థాయిలో చేయూతనిస్తూ వారి సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు, మహిళలు యువతుల భద్రత కోసం ఆర్థిక అభివృద్ధికి సీఎం కేసీఆర్ గారు ఎంతో కృషి చేస్తున్నారు. మహిళా శిశు సంక్షేమానికి స్వరాష్ట్రంలో పెద్దపీట వేసింది ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు 33% రిజర్వేషన్లను మాటల్లో కాకుండా చేతల్లో చూపించి స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు సమ ప్రాధాన్యత కల్పించి చరిత్ర సృష్టించింది అన్నారు. ఆడబిడ్డ పెండ్లికి సహాయం పుట్టిన బిడ్డ నుండి ఇంటికి చేర్చే వరకు దేశంలో మహిళలకు ఎక్కడ లేనివిధంగా తెలంగాణలో పథకాలు అమలు అవుతున్నాయి అన్నారు. పేదింటి ఆడపడుచులకు పెళ్లిళ్లకు లక్ష 116 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని ఆయన గుర్తు చేశారు. మహిళలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుంది అన్నారు, బాల్య వివాహాలను అరికట్టడానికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి అమలు



చేస్తున్నారని తెలిపారు మహిళా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్ అమ్మఒడి న్యూట్రిషన్ కిట్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. దేశంలో ఎక్కడైనా విధంగా గౌరవ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వారు గుర్తు చేశారు.







### గిరిజన విద్యార్థుల మీద
## ప్రయోగాలు వద్దు

- విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న ఐటీడిఎ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు
- గిరిజన విద్యార్థులను చదువులకు దూరం లిచేసేందుకు కుట్ర
- సెక్షన్ల పేరుతో ఇస్తున్న ఆర్డర్లను వెనక్కి తీసుకోవాలి విద్యార్థికి ఎక్కడ నచ్చితే అక్కడ చదువుకునే అవకాశం కల్పించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ కుమార్

2



4

### మహిళలకు
## రక్షణ లేదు

- రాష్ట్రంలో మహిళల పై పెరుగుతున్న అత్యాచారాలు,హత్యలు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

# ఇల్లందు కోర్టులో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

**శామ్, జూన్13(కెరటం ప్రతినిధి)**

ఇల్లందు కోర్టులో కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు డివిజన్ కార్యదర్శి నాయిని రాజు,సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఆర్ఎస్బి బోస్, న్యూ డెమోక్రసీ నాయకులు గుగులోతు రాంచందర్ అన్నారు. ఇల్లందు పట్టణంలో కోర్టుకు వివిధ కేసులలో విచారణ నిమిత్తం మంగళవారం కోర్టుకు హాజరైన విప్లవ పార్టీల నాయకులు కోర్టులో కనీస మౌలిక వసతులు కల్పించాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సూర్ణపాక సత్యనారాయణకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు మెజిస్ట్రేట్ కోర్టుకు హాజరయ్యే క్లైంట్స్ కు త్రాగడానికి మంచినీళ్లు, అత్యవసర ఎమర్జెన్సీ పరిస్థితుల్లో మరుగుదొడ్లు లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్న పరిస్థితి ఉందని అన్నారు. బార్ అసోసియేషన్ కమిటీకి అనేక సందర్భాలలో మాజీ జెడ్పిటిసి చంద్ర అరుణ నాయకత్వంలో సమస్యలను తమ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి ఫలితం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ట్యాంకులో



పరిమితంగా నీళ్లు ఉన్నప్పటికీ అవి త్రాగడానికి యోగ్యంగా లేవని కోతల బెడద,ఆకులు పడి సరైన టైమ్ కు క్లీనింగ్ చేయకపోవడం వలన మురిగి పోయి స్టోరేజ్‌గా ఉంటున్నాయని మున్సిపల్ నుండి వచ్చే నీళ్లు వృధాగా పోవడమే తప్ప అవి ఉపయోగపడే పరిస్థితి లేదని వారు అన్నారు. సుదూర ప్రాంతాల నుండి కోర్టుకు హాజరయ్యే వారిలో వయోభారంతో ఉండి రకరకాల అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే వాళ్ళు అనేకమంది ఉన్నారని వారికి బాత్రూం, లావెట్రీ లాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు కోర్టు టైములో బయటికి వెళ్ళలేని పరిస్థితి వచ్చి బయటకు వెళ్లలేక కోర్టులో హాజరు కాలేక వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో మానవ కనీస అవసరాలు తీర్చాల్సిన ప్రభుత్వాల నుండి బడ్జెట్ కేటాయింపులు లేక ఇల్లందు న్యాయస్థాన భవనం పాడుపడ్డ బిల్డింగులా శిథిలావస్థకు చేరుతున్నదని వారు అన్నారు తక్షణమే ఇల్లెందు కోర్టులో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు డివిజన్ నాయకులు ఆవుల కిరణ్, పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, కోర్టుకు హాజరైన క్లైంట్స్ తౌడోజు బిక్షమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## తోగ్గూడెం ఎంపీటీసీని పరామర్శించిన ప్రభుత్వ విప్

**శామ్, జూన్13(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంకి చెందిన తోగ్గూడెం ఎంపీటీసీ, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు డాక్టర్ చింతపండు సత్యం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు.




# గిరిజన విద్యార్థుల మీద ప్రయోగాలు వద్దు



- **విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న ఐటీడిఎ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు**
- **గిరిజన విద్యార్థులను చదువులకు దూరం చేసేందుకు కుట్ర**
- **సెక్షన్ల పేరుతో ఇస్తున్న ఆర్డర్లను వెనక్కి తీసుకోవాలి విద్యార్థికి ఎక్కడ నచ్చితే అక్కడ చదువుకునే అవకాశం కల్పించాలి**
- **ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ కుమార్**

**శామ్, జూన్13(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన ప్రాంతంలో గిరిజన విద్యార్థులని చదువులకు దూరం చేసేందుకు గిరిజన సంక్షేమ అధికారులు కుట్రలు పన్నుతున్నట్టుగా ఉందని, అందుకే విద్యాహక్కు చట్టాన్ని సైతం తుంగలో తొక్కుతున్నట్టుగా వారి చర్యలు ఉన్నాయని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో అనేక ప్రాంతంలో




ఎంతోమంది మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి విద్యార్థులకు విద్యాసంస్థలని అందుబాటులో ఉంచుతూ అనేక ఆశ్రమ పాఠశాలను నెలకొల్పి వారు చదువులకు దూరం కాకుండా తల్లిదండ్రులకు దూరమవుతున్నామనే బాధ నుంచి మరిచిపోయి ఉన్నత చదువులు చదవాలని అక్కడే అక్కడి గిరిజనులకు విద్యాసంస్థలు అలవాటు పడడం కోసం సొంత ఊర్లలోనే చుట్టుపక్కల కొన్ని గ్రామాలని కలిపి చదువు, భోజనం, వసతి ఏర్పాటు చేసి ఒక ఆశ్రమం పాఠశాలగా ఏర్పటు చేసి అపరిమిత సంఖ్య తోటి విద్యార్థులకి చదువులు నేర్పడం, గిరిజనుల లో అక్షరాస్యత శాతాన్ని పెంచడం కోసం ప్రయత్నం చేస్తా ఉంటే వాటికి భిన్నంగా ప్రస్తుతం జిల్లా అధికారులు అబ్బాయిలు ఒక్కో ఆశ్రమ పాఠశాలలో అయితే 50 మంది, అమ్మాయిలు అయితే 45 మంది ఒక్కో సెక్షన్‌కి చదువుకోవాలని చెప్పి కుదింపు పెట్టి అక్కడ 45 కంటే ఎక్కువ మంది ఉన్నటువంటి దగ్గర ఆ బడిలో ఒక సెక్షనే ఉంటే ఆ మిగిలినటువంటి విద్యార్థులని వేరే పాఠశాలలకు షిఫ్ట్ చేయమని చెప్పి గైడెన్స్ ఇస్తవున్నారు , అలాగే కొన్ని పాఠశాలలకి 2 సెక్షన్లు ఇచ్చి సంఖ్య పెంచమని టార్గెట్ విధిస్తామన్నారు. ఇది సరైన చర్య కాదని ఇటువంటి చర్యవల్ల గిరిజన విద్యార్థులు ఉన్న ప్రాంతాన్ని వదిలి వెళ్ళలేక ఆ చదువుతున్నటువంటి తరగతి గదిని, పాఠశాలను దాటి ఇతర ప్రాంతాలకు వెళ్లలేక చదువు మధ్యలోనే మానేసే ప్రమాదం ఉంది. అలాగే 45 కంటే ఎక్కువ ఉన్న విద్యార్థులని షిఫ్ట్ చేయమని చెప్పడానికి ఏ కులమానాన్ని ప్రకారం షిఫ్ట్ చేస్తారో కూడా క్లారిటీ లేదు కాబట్టి కచ్చితంగా ఇటువంటి చర్యలను వెనక్కి తీసుకోవాలని ఇలాంటి ఆలోచనతో ఆసిఫాబాద్, ఆదిలాబాద్ వంటి జిల్లాలలో గతం గిరిజన విద్యా వ్యవస్థ పక్కకు తప్పిపోయిందని కాబట్టి ఇలాంటి చర్యను ఈ జిల్లాలో ఇంత పెద్ద ఐటీడీఏ వ్యవస్థలో పెట్టడం అంటే చాలా ప్రమాదకరమైనటువంటి చర్యంగా దీని పరిగణిస్తా ఉన్నావని పాఠశాలలో ఎటువంటి ఆందోళన పోరాటాలు జరగకముందే తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత రాకముందే ఈ ఆర్డర్ను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం .లేని పక్షంలో విద్యార్థులలో ఏ విద్యార్థి అయినా తనకు నచ్చిన పాఠశాలలో విద్యాహక్కు చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు ఏ పాఠశాలలో సీట్ అడిగినా అక్కడ ప్రవేశం ఇవ్వాలి. అలా సీట్ ఇవ్వలేదని చెప్పి ఏ తల్లిదండ్రులు కంప్లైంట్ చేసినా ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐగా కచ్చితంగా ఆ పాఠశాల ఎదుట ఆందోళన కార్యక్రమం చేస్తామని ఆ ఉద్యమాలకు జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పి ఎస్ఎఫ్ఐగా హెచ్చరిక జారీ చేస్తా ఉన్నాం. అదే పద్ధతిలో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నటువంటి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తమ యొక్క అనుభవాన్ని రంగరించుకోవాలని గతంలో జరిగినటువంటి పొరపాట్లు కూడా చూసుకోవాలని ఇటువంటి చర్యల వల్ల జరిగే నష్టాలను ముందే అంచనా వేసుకోవాలని కూడా వారికి సూచన చేస్తా ఉన్నారూ..? గిరిజన విద్యార్థుల మీద ప్రయోగాలు మానాలని వారికి సూచన చేసారు.

### అంగన్వాడీ టీచర్ల పిల్లలకు సంక్షేమ పథకాలు

# అమలు చేయాలి

**శామ్, జూన్13(కెరటం ప్రతినిధి)**

అంగన్వాడీ టీచర్ల పిల్లలకు స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ అమలయ్యే విధంగా ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని అదేవిధంగా కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేయాలని, డబల్ బెడ్ రూమ్ ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ భద్రాచలం ఆర్డీవోకి సిఐటియు భద్రాచలం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మచారి, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి జి పద్మ ఆర్డిఓకు సమస్యలను వివరించారు. అంగన్వాడీ టీచర్లలో వితంతువులు ఒంటరి మహిళలు ఉన్నారని సెంటు భూమి కూడా లేనివారు సొంత ఇల్లు కూడా లేనివారు కేవలం 13 వేల రూపాయల వేతనంతో కుటుంబాలను పోషిస్తున్నారని అటువంటి వారి పిల్లలకు ఉన్నత విద్యను చదువుకునే అవకాశం కల్పించాలని అందుకు అవసరమైన ఆదాయ ధ్రువీకరణ పత్రాలను ఎటువంటి అడ్డంకులు లేకుండా ఇచ్చే విధంగా నియోజకవర్గంలోని తాసిల్దారులను ఆదేశించాలని సిఐటియు ఆర్డీవోకు విజ్ఞప్తి చేసింది. అంగన్వాడీ టీచర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని 12 తేదీన చర్ల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లిన అంగన్వాడీ టీచర్ల పట్ల చర్ల తాసిల్దార్ వ్యవహరించిన తీరుపై ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. సంక్షేమ పథకాలు అమలు చేయమని కోరితే ఉద్యోగానికి రాజీనామా చేయండి అంటూ అంగన్వాడీ టీచర్లను తాసిల్దారు బెదిరించిన విషయాన్ని ఆర్డీవోకు వివరించి సదరు తాసిల్దారుపై చర్యలు తీసుకోవాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. అంగన్వాడీ టీచర్లలో అందరూ ఆదివాసులు దళితులే ఉన్నారని పేద కుటుంబాలకు సంబంధించిన వీరి పిల్లలకు కళ్యాణ లక్ష్మి, డబల్ బెడ్ రూమ్ తదితర సంక్షేమ పథకాలు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. కేవలం 13 వేల రూపాయల జీతంతో నేడు కుటుంబాలు గడిచే పరిస్థితి లేదని పెరుగుతున్న ధరలు విద్యా వైద్యం సామాన్య ప్రజానీకానికి అందని ద్రాక్షగా మారిన నేపథ్యంలో మహిళా కార్మికులను సామాజికంగా వెనకబడిన తరగతులకు చెందిన అంగన్వాడీ టీచర్లను హెల్పర్లను మినీ టీచర్లను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు జరిపే విషయంలో ముఖ్యమంత్రి మంత్రులు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవటం లేదని సిఐటియు విమర్శించింది. కేవలం అంగన్వాడీ టీచర్లను శ్రమ దోపిడీ చేసి శ్రమించే యంత్రాలుగా ప్రభుత్వం భావిస్తుందని సిఐటియు విమర్శించింది. అంగన్వాడీ టీచర్లతోటి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారాన్ని నిర్వహించుకుంటూ బిఎల్ఓ డ్యూటీలు సహా అనేక డ్యూటీలు నిర్వహిస్తున్న అంగన్వాడీల పట్ల చవితి తల్లి ప్రేమను ప్రభుత్వం ప్రదర్శిస్తుందని సిఐటియు పేర్కొన్నది. సంక్షేమ పథకాలు అమలు జరిగే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆర్డీవోకి వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు మరియు తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పాయం రాధాకుమారి, కృష్ణవేణి, రాణి, వెంకటరమణ, సుజాత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### ఐటిఐ అప్రెంటిషిప్

## ట్రైనింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**శామ్, జూన్13(కెరటం ప్రతినిధి)**



ఐటిఐ వివిధ ట్రేడ్ లలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుండి సింగరేణి సంస్థలో ఒక సంవత్సర కాల పరిమితితో అప్రెంటీషిప్ ట్రైనింగ్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్ సి కె బసవయ్య ఒక ప్రకటనలో తెలియజేసారు. సింగరేణి ఉద్యోగులు, సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పిఏఎఫ్స్, పీడీఎఫ్స్ ఇతరులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. జనరల్ కేటగిరి అభ్యర్థులు (31.05.1995 తరువాత జన్మించి ఉండాలి) కనీసం 18సంవత్సరాలు నిండి ఉండాలని, 28 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు, రిజర్వేషన్ అభ్యర్థులు (ఎస్సి,ఎస్టి,బిసి, ఈడబ్లూఎస్ - 31.05.1990 తరువాత జన్మించి ఉండాలి) 33 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండాలని సూచించారు. అభ్యర్థులు www.appren ticeshipindia.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకున్న తరువాత సింగరేణి వెబ్‌సైట్ www.scclmines.com/apprenticeshipలో ఈ నెల 14వ తేదీ నుండి 28వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. గతంలో www.apprenticeship.gov.inలో రిజిస్టర్ అయిన వారు కొత్త వెబ్సైట్ www.apprenticeshipindia.orgలోకి మైగ్రేట్ చేసుకొని సింగరేణి వెబ్సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత దృవపత్రాలతో కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపుర్, బెల్లంపల్లి, మందమర్రి, ఆర్‌జి-1, ఆర్‌జి-2, అడ్రియాల(ఏపిఏ), భూపాలపల్లి ఎంవిటిసి లలో తేదీ 30.06.2023 సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని తెలియజేశారు. అభ్యర్థులు వారికి దగ్గరలో ఉన్న ఎంవిటిసి లలో ధరఖాస్తులను సమర్పించాలని తెలియజేశారు. అభ్యర్థులు 95:05 నిష్పత్తి లో (లోకల్ : నాన్ లోకల్) - ప్రాధాన్యత క్రమంలో ఎస్సి, ఎస్టి, బిసి, ఈడబ్లూఎస్ రిజర్వేషన్ల ప్రకారము అంతర్గత ఉద్యోగులు, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పిఏఎఫ్స్/పీడీఎఫ్స్‌లకు ప్రాధాన్యతనిస్తూ ఐటిఐ ఉత్తీర్ణులైన సంవత్సరం, పొందిన మార్కుల ఆధారంగా యాజమాన్య నియమ నిబంధనల ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేసారు. కావున అర్హత కలిగి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరడమైనది. మిగిలిన వివరాలకు సింగరేణి వెబ్సైట్ లేదా పైన పేర్కొన్న ఎంవిటిసిలలో సంప్రదించగలరని కొరడమైనది.

### పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు

## దిగ్విజయంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**శామ్, జూన్13(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం తెలంగాణ పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 15 న నిర్వహించనున్న తెలంగాణ పల్లె ప్రగతి, 16వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ పట్టణ ప్రగతి కార్యక్రమాలపై మంగళవారం ఐడిఓసి కార్యాలయం నుండి పంచాయతి రాజ్, మున్సిపల్ అధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు తదుపరి గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో సాధించిన ప్రగతి తెలియచేయాలని చెప్పారు. ఈ సందర్భంగా సాదించిన ప్రగతి, ప్రగతి కారకులను ఘనంగా సన్మానించాలని చెప్పారు. పంచాయతిలు, మున్సిపాలిటీల్లో పండుగ వాతావరణం ఉండాలని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీ ముందు జాతీయ జెండా ఎగురవేయాలని, అనంతరం పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామానికి వచ్చిన నిధుల వివరాలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా గ్రామ ప్రజలకు జరిగిన లబ్ధి, గ్రామంలో నిర్మించిన మౌలిక వసతుల వివరాలను ప్రకటించాలని చెప్పారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ, పచ్చదనం గణనీయంగా మెరుగుపడిన తీరును వివరించాలన్నారు. జాతీయ స్థాయిలో సాధించిన అవార్డుల వివరాలను తెలియజేయాలని చెప్పారు. నాడు - నేడు ఫార్మాట్ లో గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కేటాయించిన నిధుల వివరాలతో ఊరూరా, వార్డుల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫొటోలతో బ్రోచర్ల మాదిరిగా తయారుచేసి పంచాలని చెప్పారు. ఈ సమావేశంలో పల్లె, పట్టణ ప్రగతి విజయాలను, జాతీయ స్థాయిలో సాధించిన అవార్డులను పేర్కొనాలని, పారిశుద్ధ్యం మెరుగు పడటం వల్ల సీజనల్ వ్యాధులు తగ్గిన తీరును ప్రముఖంగా ప్రస్తావించాలని చెప్పారు. గ్రామీణ జీవన ప్రమాణాలు పెరిగిన తీరును ప్రముకంగా ప్రస్తావించాలని తెలిపారు. ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచులకు, ఉత్తమ మండలాల ఎంపీపీలకు సన్మానం చేయాలన్నారు. పల్లె ప్రగతి ద్వారా చాలా అద్భుతంగా పని చేశామని, జాతీయ, రాష్ట్ర స్థాయిలో మన జిల్లా కీర్తిని చాటామని చెప్పారు.



# మహిళలకు రక్షణ లేదు

- రాష్ట్రంలో మహిళల పై పెరుగుతున్న అత్యాచారాలు,హత్యలు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

**శామ్, జూన్13(కెరటం ప్రతినిధి)**

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు మహిళలు బీఎస్పీ చేరారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుంచి 21 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలు అంటూ ప్రభుత్వం చేస్తున్న హడావిడి, పడుతున్న ఆరాటం చూస్తుంటే నవ్వొస్తోందని అన్నారు. 2014వ సంవత్సరం నుంచి 2018వ సంవత్సరం వరకు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క



మహిళకు కూడా చోటు కల్పించలేని దౌర్భాగ్య ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమేనని, రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవని మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు జరగడం పరిపాటిగా మారిపోయిందని, ఇంత జరుగుతున్న వీటిని ఉక్కు పాదంతో అణచాల్సిన వ్యక్తులే నిమ్మకుండిపోవడం దౌర్భాగ్యం అని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి మహిళ సమతను అత్యాచారం చేసి హత్య చేస్తే ఆ ఘటనపై నిష్పక్షపాత విచారణ చేసి నేరస్తులను శిక్షించాల్సింది పోయి, వారిని కాపాడిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దొరల పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల మహిళలపై యదేచ్ఛగా దాడులు జరుగుతున్నాయని, బాధితులకు ఎక్కడా న్యాయం జరిగిన దాఖలాలు కనిపించడం లేదని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు జరిగితే సదరు కుటుంబాన్ని ప్రభుత్వం తరపున పరామర్శించే మంత్రులు,ఎమ్మెల్యేలు కూడా కరువయ్యారని ఇది ఎంతటి దౌర్భాగ్యమో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రతిపక్షాలు నాయకులు బాధిత మహిళలను పరామర్శించేందుకు వెళ్తున్నా వారిని ముందస్తుగా అరెస్టులు చేయడం కేసీఆర్ నియంత పాలనకు నిదర్శనమని అన్నారు. ఇటీవల కాలంలో డాక్టర్ ప్రీతి, చైత్రబాయి లాంటి గిరిజన బిడ్డల చావులకు కారణం ఎవరో...? వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు మహిళ లోకం చూస్తోందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు ద్వారా కేసీఆర్ కు బుద్ధి చెప్పడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మహిళా కన్వీనర్ కోలా మల్లికా,నరోజ,మర్థమ్మ,లక్ష్మీ,రమణ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ టేకులపల్లి మండల కమిటీ ఎన్నిక

**శామ్, జూన్13(కెరటం ప్రతినిధి)**

టేకులపల్లి మండల కేంద్రంలో బాదావత్ ప్రతాప్ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ అధ్యక్షతన బహుజన్ సమాజ్ పార్టీ మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. బీఎస్పీ మండల అధ్యక్షులుగా పునెం రామస్వామి దొర, కాళ్ల రంజిత్ మండల కార్యదర్శిగా ఎన్నుకున్నారు. బహుజన సిద్ధాంతాన్ని ఆకర్షితులై, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న కటోర శ్రమను చూసి పార్టీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ దేశ జనాభాలో 85% కంటే ఎక్కువ ఉన్న బహుజనులు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని, ఈ జాతులను ఏకం చేసి రాబోయే కాలంలో బహుజన రాజ్యం కోసం కృషి చేస్తామని, సమసమాజ స్థాపన చేసి అందరికీ సమాన రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితిలో రావడానికి బహుజన్ సమాజ్ పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఎన్నికైన మండల కమిటీ నాయకులు బహుజన రాజ్యాధికారం వచ్చి తీరుతుందన్నారు. మన భవిష్యత్తు మారాలంటే



బహుజనులకు రాజ్యాధికారం రావాలని దానికోసం అహర్నిశలు కష్టపడతామన్నారు. ఇల్లందు గడ్డమీద కచ్చితంగా నీలి జెండా ఎగరేస్తామని ధీమ వ్యక్తం చేశారు. నూతన ఎన్నికైన మండల నాయకులను రాష్ట్ర కమిటీ నాయకులు, నియోజకవర్గ నాయకులు అభినందించారు. బహుజన రాజ్యంలో ప్రజలందరూ ఉన్నత ప్రమాణాలతో ఉన్నతమైన జీవితం గడుపుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లేతకుల కాంతారావు, పల్లె ప్రశాంత్ బిసి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు, నియోజకవర్గం అధ్యక్షులు పచ్చడి సత్యనారాయణ దొర, రాజు, బాదావత్ వాసు, నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.







# మహిళల సంక్షేమానికి పెద్ద పీట

- ప్రతి పేదింటి ఆడపిల్లకు పెద్దన్నలా సీఎం కేసీఆర్
- మహిళా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంంగాణ
- భద్రాద్రి కొత్తగూడెం ఎంపీటీసీల సంఘం జిల్లా అద్యక్షులు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ
- ఘనంగా తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం

**శామ్, జూన్13(కెరటం ప్రతినిధి)**

మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని, ప్రతి పేదింటి ఆడపిల్లకు పెద్దన్నలా సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తూ వారికి బాసటగా నిలుస్తున్నారని, మహిళా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంంగాణ నిలిచిందని భద్రాద్రి కొత్తగూడెం ఎంపీటీసీల సంఘం జిల్లా అద్యక్షులు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో బాగంగా కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం ఎంపీటీసీల సంఘం జిల్లా అద్యక్షులు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ పాల్గొని మాట్లాడుతూ.. 12 రోజులనుండి ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ నుండి చాలా ఘనంగా చేసుకుంటున్నాము ఈరోజు తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషం. మన సిఎం కేసీఆర్ మహిళల కోసం ఎన్నో చేసారు చేస్తున్నారు. మహిళ గర్భిణీగా ఉన్న దగ్గర నుండి అమ్మాయి పెండ్లి వరకు ఒక సొంత మేనమామ లాగా అమ్మాయి పుడితే 13 వేలు, అబ్బాయి పుడితే 12 వేలు, కేసీఆర్ కిట్ ఇచ్చి మళ్ళీ పిల్లలకు స్కూల్లో ఫ్రీగా నాన్యమైన చదువులు యూనిఫాం, సన్నబియ్యంతో పోషకాహారంతో అన్నం ఇలా చాలా ఉన్నాయి. కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్, ఆసరా ఫింక్షన్ రెండు వందల దగ్గర నుండి రెండు వేల రూపాయలు చేసిన ఘనత సిఎం కేసీఆర్ది. ఇప్పుడు దివ్యాంగలకు 1000 పెంచి తన సత్తా చాటుకున్నారని తెలిపారు.



## నేడు తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు

**శామ్, జూన్13(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఈ నెల 14వ తేదీ బుధవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనన్న తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై వైద్యాధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటలకు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రారంభం అవుతుందని, కొత్తగూడెం నియోజకవర్గంలో వైద్య కళాశాలలోను, ఇల్లందులో కమ్యూనిటి హెల్త్ సెంటర్ లోను, అశ్వారావుపేటలో కమ్యూనిటి హెల్త్ సెంటర్ లోను, పినపాక నియోజకర్గానికి సంబంధించి స్నేహ గార్డెన్స్, మాంటిస్సోరి స్కూలు వద్ద, అలాగే భద్రాచలంలో కెకె ఫంక్షన్ హాలులో వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో జరుగు ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లును అందంగా విద్యుద్దీకరణ చేయాలని చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించు ఈ కార్యక్రమాలలో కేసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, సిఎంఆర్ఎఫ్ లబ్దిదారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, నూతన మెడికల్, నర్సింగ్, పారామెడికల్ కాలేజీల విద్యార్థులు తదితరులను ఆహ్వానించి సభ నిర్వహించాలని చెప్పారు. ప్రధానంగా వైద్య, ఆరోగ్య రంగంలో తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిని పేర్కొనాలని చెప్పారు.